# ఆస్థులు - అంతస్థులు

—అడవికొలను పార్వతీదేవి

ఆరోజు మధ్యాహ్నం భోజనం పనులు అన్నీ పూర్తి అయ్యాక స్నేహితురాలు ఉష్ప్రల ఇంటికెళ్ళా నేవెళ్ళేసరికి ఏదో ఆలోచనలో నిమగ్నమయివుంది ఒనిముషం నా రాక గమనించనేలేదు ఆతరువాత నన్నుచూసి ఎంతోసంభ్రమంతో అరావె! చంపకా! ఇలాకూచో! అంటూ ఆప్యాయంగా సోఫాలో కూచోబెట్టింది. పరస్పరకుశలప్రశ్నలు అయ్యాక ఏమిటే ఉష్పా నేవచ్చేసరికి అంతదీర్ఘ ఆలోచనలో ఉన్నావ్ అనిఅన్నాను దానికది ఓ నిముషం ఏదో ఆలోచించి ఇలా అంది తోకంతీరు ఎలోవుందో చూశావ్ అంతా డబ్బుచుట్టె అంటూ ఇలాఅంది మా చిన్నానగారి అమ్మాయి రజని నీకు తెల్సుకదా! అంది ఔననట్టుగా తలూపాను. వాళ్ళు స్థితిమంతులు కాకపోయినా దాని అంద చందాలు చూసి స్థితిమంతుల అబ్బాయిదాన్ని వివాహంచేసుకొన్నాడు. అతనుపెద్దపోదాగల ఉద్యోగస్థుడుకూడాను అమధ్యను మాఅత్తయ్యకొడుకు, అతని భార్యరజని వాళ్ళింటికి వెళ్ళారట, అప్పాళ్ళా వాళ్ళకేదోపనివుంది మేనమామ కూతురు కదా! అని వాళ్ళిలువెతుక్కొంటూ వెళ్ళారు అంతదాక బాగానే వుంది; కానిరజని వాళ్ళఎడల ప్రవర్తించతీరు చూచి విస్మయం కల్గింది అనుకో! అంటూ ఇంకాఇలాఅంది రజని చిన్నప్పుడు బావ, అక్కయ్య నంటూ వాళ్ళతో ఎ తోకలిసిమెలసివుండేది. అలాంటి దిప్పుడు తన అంతస్థు వాళ్ళఅంతస్థులు వేరేయ్యాయిగా! వాళ్ళనుచూసి ఏదో ముక్తసరిగా నాలుగుమాటలు మాట్లాడి ఇవాళ క్లబ్ లో మీటింగ్ ఏదోవుంది అంటూ కారులోచక్కాపోయింది.

ఇంక పీళ్ళఎందుకొచ్చామురా బాబు! అనుకొని చిక్కముఖాలు వేసుకొని పరాయివాళ్ళలా హాలులో అక్కడే కుర్చీలో కూర్చుండిపోయారు. రాత్రిఎనిమిదింటికి అది భర్త కారులో వచ్చారు భర్తకివాళ్ళని సరిగా పరిచయము చేయలేదు _గా దానిముఖంచూస్తే వాళ్ళక్కడఎన్నాళ్ళు తిష్టవేస్తారో అన్న విసుగు కనిపించి

ఇంక విధిలేక భో నాలకిలేవండి అని అన్నదట వా భోజనాలగది లో కూచుని వాళ్ళకు ప్రక్కగది లో విస్తళ్లువేసి వడ్డింపచేసి ఇలా అందిట. వారికి దగ్గర నేనులేకపోతే అన్నం తిన్నట్టుగా వుండదు. అందుకని నేనక్కడ భోజనం చేస్తానని అంది బాగానేఉంది వరసఅన్నా నేను అక్కడితో కథఅయిందనుకొన్నావేమిటని నా ముఖంలోకి ఓసారి పరీక్షగా చూసిఇలాఅంది

వంట అతను వాళ్లకి పొద్దునే మిగిలిన అన్నం, ప్రొద్దున్నదే ఇంతచల్లారిపోయినకూర, చారు, సీల్ల మజ్జిగ వడ్డించాడు అప్రక్కగదిలో భోజనంచేస్తున్న రజని మాటలు వంటవాడి మాటలనుబట్టి బంగాళదుంపలవేపుడు, కొబ్బరిపెరుగు పచ్చడి సాంబారు వాళ్ళకి వడ్డించినట్లుగా తెలిసింది. బంతిలో పలపక్షం ఎంతపాపం అన్నసంగతికూడ విస్మరించిందిమాడూ! అది పెళ్ళి అవ్వకముసుపు మాబావ ఇంట్లో వేసవి సెలవుల్లో గడుపుతుండేది. వాళ్ళఇంటికొచ్చిన చుట్టంకదా అని దీనికినాలుగు ఆదరువులుచేసి పెట్టేవారు వాళ్ళకివున్నా లేకపోయినా అలాంటివాళ్ళనిఇలాచూస్తుంది దీనివరుస కనిపెట్టి ఇవాళవాళు వెళ్ళతున్నామని చెప్పి రెండురోజులు ఏదోపోట బస చేసి, పనిఅయ్యాక ఇంటికొచ్చారనుకో అంది

అంతేనే! మనవాళ్ళుచెప్తారు చూశావా! ఏవో అష్టమదాలని అలా కొంతమందికి విద్యామదం, కొంతమందికి రూప, ధన మదం, ఇలా తలకెక్కితే ఇంకవాళ్ళకన్న తక్కువగా వున్న వాళ్ళుఅనరు అన్నా నేను. ఇలాటిదే ఇంకొక సంఘటని చెప్తావిను మా పిన్ని వాళ్ళ కుటుంబుంది సామాన్య స్థిరి స్థితిపరులు వాళ్ళు. ఒక్క కొడుకు ఒక్కకూతురు కొడుకు అదృష్టం

బాగుండి పెద్దచదువులు అబ్బాయి చదువు, రూపంచూసి ఓ పెద్ద హోదాలోవున్న అఫీసరు తమకూతురిని ఇస్తానన్నాడు మామగారు మంచి పొజిషన్‌లో వున్నాడు. కనుక పిల్లాడికి మంచిఉద్యోగంవేయిస్తాడని ఆశపడి సరేఅన్నారు. ఇంకపెళ్ళిలోనే వాళ్ళ అసలు రంగుబయట పడింది. పెళ్ళికొడుకును తప్ప అతని తల్లిని, చెల్లెలిని సమంగామర్యాద చేయలేదు. ఇచ్చేదానికి లేవో వాళ్ల అల్లుడికే ఘనంగా ఇచ్చినారు అల్లుడి తల్లికి, అక్కకి చెరొకపాతిక రూపాయిల చీరపెట్టారు.

మీదాహులకు ఇంతేసుమా! అని మొహం మీదకొట్టిచెప్పినట్టుగా పెట్టారు. అబ్బాయి పిన్నిచాల గుట్టు మనిషి కనుక ఏం తేలలేదు పెళ్ళిఅయిన మర్నాడు పిల్లాడిని వాళ్ళఇంటికి తీసికెళ్ళారు ఉద్యోగంవేయిస్తామని సరే గెజిటెడ్ అఫీసర్ పోస్టులో వేయించారా బాబాయి, పిన్ని సంతోషించింది కొడుకు పెద్దఉద్యోగస్థుడయినందులకు పిన్ని కూతురు సరళ, తమ్ముడు మరదలుని చూడటానికి బొంబాయి వెళ్ళింది. దానిమొగుడు మామూలు ఉద్యోగస్థుడు దానికి ఇద్దరు పిల్లలు. అది వెళ్ళిందన్నమాటేగాని పుట్టెడు అవమానంతో నాల్గురోజులలో తిరిగి వచ్చింది తమ్ముడిగారికి స్వతంత్ర్యము లేదింట్లో అంతా మరదలు పెత్తనమె బీరువాలనిండా పట్టుచీరలువున్నాయి. ఆవిడకి రవ్వలదుద్దులు, నెక్లెసు, గాజులు ఇవన్నీవున్నాయి. వీటిముందు ఆడబిడ్డ సరళ సాదా నేతచీర, ఒక్కపేట గొలుసు ఏం అనలేదావిడకి ఏదోపని వాళ్ళని చూసినట్లు ఆడబిడ్డని చూసిందట ఆశ్చర్యం ఏమిటంటే అదివరకల్లా అప్పగారి పిల్లలను ఎంతో ఆపేక్షగా చూసేఅతను ఇప్పుడు అంటిముట్టనట్లు ప్రవర్తించాడట వారులో తమ్ముడు మరదలు సాయంత్రం అయ్యేసరికి ఎక్కడికో వెళ్ళేవారంట. వాళ్ళు తనకి వూరంతా తిప్పి చూపిస్తారనే సరళఆశలు అడియాసలు అయ్యాయి పిల్లలుమట్టుకు మామయ్య మేం రావద్దాకార్లో అని నోరు తెరచి అడిగారట, అతను కాస్తామెత్తబడబోతుంటే అర్ధాంగిగారు కొంచందురుసుగా ఏమిటి? ఏదోసామెతచెప్పినట్టు మనతోకూడ వాళ్ళని వెంటబెట్టుకెళ్ళతమా! అని కసిరిందట అదివరకెంతో అప్యాయంగా తనపిల్లలను చూసేతమ్ముడిలా మారిపోయేసరికి సరళకి ఎంతో దుఃఖం కల్గించింది. అమర్నాడే ప్రయాణం కట్టింది. వెళ్ళేటప్పుడు ఏమనుకుందో వదినకి నాసిరకం పన్నెండు రూపాలచీర రెండు రూపాయిల బాకెట్టు గుడ్డ చేతిలోపెట్టింది. సరళ వద్దనలేకతీసుకుంది. అంది ఉత్పల నేను ఇలా అన్నాను ఎల్లాగైనా ఆస్థులు అంతస్థులనిబట్టి గౌరవించడం అన్నది మగవాళ్ళకన్నా మన ఆడవాళ్ళలోనే ఒకపాలు ఎక్కువగ కనిపిస్తోంది. భర్తల ఉద్యోగం చూసి, చీరలు, నగల్ని చూసిమనంతోటి స్త్రీలని విలువ కడతాం మనకెంత సంపదవుంటే లేనిబంధువులకి స్నేహితులకి సాయపడడంలో గొప్పవుందిగాని నిరసనగా చూడటంలో గొప్పలేదు. ఈవిషయంలో మనకన్నా మనపెద్దలే చాలానయం ఒకఉన్న కుటుంబం వుందంటే పదిమంది లేని కుటుంబాలకి సాయంచేసేది. ఇంటికొచ్చిన అతిథుల్ని అప్యాయంగా ఆదరించేవారు ఇప్పుడీకాలంలో మనకి ఆబంధుప్రేమలు, దయఅంతరించిపోయాయి. మనం చేయగలిగిన సాయంతోటి మానవులకి ఆప్యాయంగాచేయడంలోనే మానవత, ధర్మం వున్నాయి అన్నాను నేను నిజమేనే! ఈ విషయంస్త్రీలందరూ జ్ఞాపకం పెట్టుకోవాలి మనమేకాదు మనపిల్లలకికూడ చిన్నప్పటినుంచి డబ్బుతోదాని బట్టిమనుష్యుల్ని లెక్కవేయడం కాకుండ మంచితనం మమత వినయాన్నిబట్టి మనుషుల్ని గుర్తించటం నేర్పించాలి అంది ఆమాటలువిని నేనుఇలా అన్నాను, ఈనాడుస్త్రీలు చదువులో ఉద్యోగాలలో అభివృద్ది సాధించినా కొన్ని విషయాలలోవెనకపడేవున్నారు సంఘం ఎడసమాజం ఎడలో మానవులఎడ తాము నిర్వర్తించవలసిన విధులు కొన్ని వున్నాయని మర్చిపోతున్నాము చాలామంది తమభర్తల డబ్బుసంపాదన తనయిల్లు పిల్లలు, తమనగలు నాణ్యాలు వీటిగురించి ఆలోచన పరిమితమై వుంటాయి మనదేశం నేడు ఎదుర్కొంటున్న సమస్యలేమిటి? మనస్త్రీ అసమానతకోసము మనం సాధించవలసిన విషయాలేమిటి? మనదేశఅభివృద్దికి మనం ఏవిధంగా సహకరించాలి?

దుఃఖితులకి ఏవిధంగా సాయపడాలి? వీటిపరిష్కారానికి తోడ్పడాలిమనం అన్నాను.

నీవుచెప్పింది నిజమే సంకుచిత పరిధులని వదలి ఇంటా బయట దేశం ఎడల విశాలమైన దృక్పధం అలవర్చుకోవాలి అంది..

★ —:o:— ★